
RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 159 గురువారం, ఏప్రిల్ 10 2025 , పేజీలు - 4 వెల : 2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



## ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని
# అమ్మేస్తారు

- ●ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేట్ పరం అవుతున్నాయి
- ●ఎన్నికల సంస్థలు కూడా మోడీ గుప్పిట చిక్కుకున్నాయి
- ●బ్యాలెట్ పోరే దేశానికి శ్రీరామరక్ష
- ●అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ,ఏప్రిల్9:** ప్రధాని మోడీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. మోడీ స్వరాష్ట్రమైన గుజరాత్ అహ్మదాబాద్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ- (ఎఐసిసి) సమావేశాలు జరుగు తున్నాయి. అహ్మదాబాద్‌లో జరుగుతున్న ఈ సమావే శాల్లో ఆయన మాట్లాడుతూ.. 'దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తాధిపత్యం నెలకొల్పబడుతోంది. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ దెబ్బతింది. వారు బలహీన వర్గాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. వారు ప్రభుత్వరంగాన్ని ఒక్కొక్కటిగా అమ్మేస్తూ.. తమ స్నేహితులకు సహాయం చేస్తున్నారు. ఇదే కొనసాగితే.. మోడీ ఏదో ఒకరోజు ఈ దేశాన్ని అమ్మేస్తారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నిర్మించిన ప్రభుత్వ రంగ కర్మాగారాలను నాశనం చేస్తున్నారు. మీరు, నేను దేశం కోసం ఏం చేస్తున్నాం? భవిష్యత్ తరాలకు మనం ఏమి ఇవ్వాలను కుంటున్నాము? కాంగ్రెస్‌ను దుర్భాలాషలాడడం తప్ప మోడీ దగ్గర వేరే సమాధానాలు లేవు అని ఆయన అన్నారు. నేడు ఎన్నికల సంస్థలు కూడా వారి నియం త్రణలోకే వెళ్లాయి. ప్రభుత్వం వివరాలు 2లో

# భారతదేశంలో జైనానిది విడదీయలేని బంధం

● ఉగ్రవాదం లాంటి సవాళ్లకు జైనమత విలువలే సమాధానం ● మహావీర్ జయంత్యుత్సవంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 09:** భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, వివరాలు 2లో

## మాజీ గవర్నర్ తమిళసైకి
# పితృ వియోగం

### - సంతాపం తెలిపిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్9:** తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ తండ్రి,తమిళనాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గొప్ప సాహితీవేత్త కుమారి అనంతన్ (హరికృష్ణన్ నాడార్ అనంతకృష్ణన్) మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మహాత్ముడి సిద్ధాంతాలను పునికిపుచ్చుకున్న దేశ భక్తుడు, తమిళ భాషా ప్రేమికుడు, అనంతన్ గారిని కోల్పోవడం ఎంతో బాధాకరం అని పేర్కొన్నారు. కుమారి అనంతన్ నాలుగుసార్లు శాసనసభకు, ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నో సేవలు అందించారని గుర్తుచేశారు. తండ్రిని కోల్పోయి దుఃఖంలో ఉన్న తమిళ సై కి, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అనంతన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

## పెట్రోల ధరలతో
# కేంద్రం ఆర్థిక దోపిడీ

●సెస్సు వసూళ్లతో సొంత రాజకీయ ప్రచారాలు ●సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న మోడీ ●పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి ●కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరికి కెటిఆర్ లేఖ



2లో



# మంచు కుటుంబంలో ముదురుతున్న వివాదం

- జల్‌పల్లి నివాసం ముందు మనోజ్ బైఠాయింపు
- ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా పోలీసుల మొహరింపు
- ఆస్తి పంచాయితీ కాదంటున్న మంచు మనోజ్

**హైదరాబాద్,ఏప్రిల్9:** నటుడు మోహన్‌బాబు కుటుంబం మరోమారు రోడ్డున పడింది. సొంత గొడవలతో పోలీస్ స్టేషన్ ఎక్కిన తనయులు తాజాగా మరో వివరాలు 2లో

## గృహ వినియోగదారులకు
# శుభవార్త

- ●మరింత తగ్గనున్న ఇఎంఐ భారం
- ●ఆర్‌బిఐ నిర్ణయంపై రియల్టర్ల ఆనందం



**హైదరాబాద్,ఏప్రిల్9 :** రెపోరేటు తగ్గడంతో గృహరుణ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోమారు శుభవార్త చెప్పింది. దీంతో వడ్డీలు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. స్తబ్దుగా ఉన్న రియల్ రంగానికి ఇది బూమ్ ఇస్తుందని రియల్ ఎస్టే వర్గాలు చెబుతున్నాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో వడ్డీ రేట్లు- తగ్గి గృహ విక్రయాలు పుంజుకుంటా యని రియల్ ఎస్టేట్ సమాఖ్యలు క్రెడాయ్, నరెడ్కో ఆశాభావం వ్యక్తంచేశాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంపై హర్షాతిరేకం వ్యక్తంచేశాయి. వృద్ధికి ఊతమిచ్చేందుకు తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి కూడా దన్నుగా నిలుస్తు ందని పేర్కొంటున్నాయి. ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయాన్ని బ్యాంకులు ఎంత వేగం అమలుచేసి.. వినియోగదారులకు ప్రయోజనాన్ని బదిలీ చేయడంపై ఈ ఊరట ఆధారపడి ఉంటుంది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేటు-పై తీసుకున్న రుణాలను బ్యాంకులు వెంటనే సవరించాల్సి ఉంటు-ంది. మూడు నెలలకోసారి సమీక్షించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆర్‌బీఐ నిబంధనలు చెబుతున్నాయి. ఒకవేళ వివరాలు 2లో



# కోలుకుంటున్న మార్క్ శంకర్

- మరో మూడు రోజులు ఆస్పత్రిలోనే చికిత్స
- కొడుకు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో పవన్ సంప్రదింపులు
- మార్క్ ఫోటోను విడుదల చేసిన కుటుంబ సభ్యులు

**అమరావతి,ఏప్రిల్ 09:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనో విచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటు-చేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వివరాలు 2లో

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు
# అటకెక్కించారు

- ●ఒక్క హామీ లమలు చేయలేక చతికిల పడ్డారు
- ●కెసిఆర్‌ది సాగుభాష ..రేవంత్‌ది చావు భాష
- ●బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**సంగారెడ్డి,ఏప్రిల్9:** కేసీఆర్‌ది సాగు భాష అయితే.. రేవంత్ రెడ్డిది చావు భాష అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవన్నది ప్రజలకు అర్థమయి పోయిందన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా అని ప్రశ్నించారు. పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం బుధవారం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు.హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్రమంతా కూడా కేసీఆర్ వైపు చూస్తున్న ది. ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో,నీళ్ళేవో అర్థం అయిపోయింది. నో ఎల్ఆర్ఎస్ అని అన్నారు కానీ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు వాపసిస్తామని అన్నారు. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం స్వీకరిస్తామని ప్రకటించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్‌ది సాగు భాష అయితే రేవంత్ రెడ్డిది చావు భాష. కేసీఆర్ ఎప్పుడు మాట్లాడిన మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు చేయాలి అనేది. ప్రాజెక్టుల నిర్మాణం వివరాలు 2లో

# భారతదేశంలో జైనానిది విడదీయలేని బంధం

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదా యాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టు-బడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు- చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావిం చారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

## రేపు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించనున్న సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్9:** సైనిక్ స్కూల్స్ తరహాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. నేడు ఉదయం 9:45 గంటలకు రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో ఈ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి సిఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు హాజరుకానున్నారు. ఈ మేరకు అధికారులు తగిన ఏర్పాట్లు పరిశీలిస్తున్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభించడంపై హైదరాబాద్ సిపి సివి ఆనంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశంసించారు. ఈ మేరకు ఆయన తాజాగా ఒక వీడియో విడుదల చేశారు. పోలీస్ లైఫ్ అనేది చాలా కష్టంతో కూడుకుందని, వారి డ్యూటీల కారణంగా కుటుంబంతో తక్కువ సమయం గడపాల్సి వస్తుందన్నారు. ఇక, ఈ స్కూళ్లలో 50 శాతం అడ్మిషన్స్ అమరుల పిల్లలు, హెూంగార్డ్, కానిస్టేబుల్స్ నుంచి ఐపిఎస్ పిల్లల వరకు రిజర్వేషన్ ఉంటుందని ఆయన తెలిపారు. మరో 50 శాతం అడ్మిషన్స్ నాన్ పోలీస్ పిల్లలకు (సివిలియన్) ఉంటాయని ఆయన తెలిపారు. ఈ స్కూల్ ఫీజులు కూడా తక్కువగా ఉంటాయని చెప్పుకొచ్చారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్లో ఇంటర్నేషనల్ లెవల్ ఎడ్యుకేషన్, సిబిఎస్సీ సిలబస్ అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. ప్రభాకర్ రావు పాస్‌పోర్టు రద్దు

**హైదరాబాద్,ఏప్రిల్9:** తెలంగాణలో పెను ప్రకం పనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు పాస్‌పోర్టును పాస్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా రద్దు చేసింది. ఆయనపై రెడ్ కార్నర్ నోటీ సులతో అథారిటీ ఈ నిర్ణయం తీసుకుంది. గత కొంతకాలంగా ప్రభాకర్ రావును ఇండియాకు రప్పించేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. తన ఆరోగ్యం బాగోలేదని.. ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నానని, ఇండియాకు రాలేనని తప్పించుకునే ప్రయత్నిస్తుండటంతో.. తెలంగాణ పోలీసులు, కేంద్ర ప్రభుత్వం, యూఎస్ కాన్సులేట్ సహాయంతో ప్రభాకర్ రావును ఇండియాకు తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. కాగా, ఈ కేసులో ఏ6గా ఉన్న శ్రవణ్ రావు మంగళవారం సిట్ అధికారులు విచారించారు. గత ఎన్నికల సందర్భంగా శ్రవణ్ రావు వాడిన రెండు ఫోన్లను స్వాధీనం చేసుకున్న సిట్ అధికారులు.. సెల్ ఫోన్‌లలోని సమాచారం ఆధారంగా ప్రశ్నించారు.

## రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం:బూర నర్సయ్య గౌడ్

**హైదరాబాద్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ):** తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం లో బుధవారం ఆయన తెలం గాణ టైగర్ ఆలే నరేంద్ర వర్ధంతి సందర్భంగా ఆయనకి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశం, ధర్మం, డెవలప్మెంట్ అంశాలతో పరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. దేశంలో అత్యధిక కుటుంబాలు జీవిస్తున్నది ఎంఎస్ఎంఈ సెక్టార్‌పై ఆధారపడేనని అన్నారు. ఈ రంగమే జీడీపీలో ప్రధానపాత్ర పోషిస్తుందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక లాంటిది ఎంఎస్ఎంఈ సెక్టార్ అని అన్నారు. ఎంఎస్ఎంఈ రంగంలో భాగంగా ఎలాంటి పూచీకత్తు లేకుండా ముద్ర లోన్లను ప్రవేశపెట్టారని అన్నారు. దేశంలో మోదీ ప్రభుత్వంలో 52 కోట్ల మంది

# ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిదానిలో జోక్యం చేసుకుంటూ తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయి. ఎలక్ట్రానిక్ టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో.. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు ఇవిఎంలను వదిలి బ్యాలెట్‌పేపర్స్ వైపు మళ్లాయి. ప్రపంచంలో ఇవిఎంలు ఎక్కడా అందుబాటులో లేవు. దేశంలో 140 కోట్ల మంది ప్రజాస్వామ్యాన్ని నమ్ముతారు. ఇప్పుడో లేక తరువాతో.. ఈ దేశ యువత మనకు ఇవిఎంలు వద్దు.. బ్యాలెట్ పేపర్లు కావాలని నినదిస్తారు అని ఖర్గే అన్నారు.భారత్‌పై అమెరికా 26 శాతం పన్నులను విధించింది. ఈ విషయంపై పార్లమెంటు చర్చించ నీయలేదు. ఈ విషయంపై మేము చర్చించాలని పట్టుబట్టాము. కానీ వారు చర్చకు అనుమతించలేదు. ముఖ్యమైన ప్రజా సమస్యలను చర్చించడానికి బదులుగా.. ప్రభుత్వం పార్లమెంటు-లో మత విభజన గురించి చర్చించింది. దీనికోసం తెల్లవారుజామున 3-4 గంటల వరకు చర్చలు నిర్వహించింది. మణిపూర్ వంటి అంశాలపై ఉదయం 4.40 గంటలకు ప్రారంభమైంది. ఆరోజు మణిపూర్ అంశంపై మేము తరువాతరోజు మాట్లాడతామని అమిత్‌షాకు చెప్పాము. దీంతో ఈ విషయంపై మమ్మల్ని చర్చకే అనుమతించలేదు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆ నేతలు ఇలాంటివి చేస్తున్నారు అని ఖర్గే విమర్శించారు. ఈ ప్రభుత్వానికి యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఉద్దేశం లేదు. దేశంలో అన్నింటా ప్రభుత్వ ఆధిపత్యమే కొనసాగుతున్నదని, కేంద్ర ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వ నియంత్రణలోనే ఉన్నదని, అందుకే ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

# పెట్రోల ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ

- సెస్సు వసూళ్లతో సొంత రాజకీయ ప్రచారాలు
- సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న మోడీ
- పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి
- కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరికి కెటిఆర్ లేఖ

**హైదరాబాద్,ఏప్రిల్9:** పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడు తుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్,



ఎల్‌పీజీ ధరలు భారత్‌లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీ-ఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలో ప్రస్తావించారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్లు- పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం 'మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్'గా మారిందని విమర్శించారు. మోడీ చెప్పిన 'అచ్చే దిన్' అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ పశ్నించారు. దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు. ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలన్నారు. ఇంధన పన్నులు, సెస్ వినియోగం, ఆదాయ వాటా వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆర్థిక కేంద్రీకరణ విధానాలను విడనాడి, నిజమైన సహకార ఫెడరలిజాన్ని పునరుద్ధరించాలని సూచించారు. దేశ ప్రజలు పెట్టు-కున్న నమ్మకాన్ని నిలబెట్టు-కోవాల్సిన సమయం కేందప్రభుత్వానికి వచ్చిందన్నారు కేటీ-ఆర్. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మాని, అసలైన పని చేయాలని కేటీఆర్ ఊచించారు.

# కోలుకుంటున్న మార్క్ శంకర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అప్పటికప్పుడు సింగపూర్‌కి బయలుదేరి వెళ్లగా.. పవన్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ కూడా మార్క్‌ని చూడడానికి వెళ్లారు. అయితే తాజాగా మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఫొటోను కుటుంబసభ్యులు విడుదల చేశారు. ఈ ఫొటోలో మార్క్ విజయానికి సంకేతం చూపిస్తున్నట్లుగా పోజ్ ఇచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు మార్క్ పూర్తిగా కోలుకోవడానికి మూడు రోజులు పట్టనున్నట్లు సమాచారం. గత రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు పవన్ కళ్యాణ్ సహా చిరంజీవి దంపతులు వెళ్లారు. పవన్ నేరుగా ఆసుపత్రికి చేరుకొని మార్క్‌ను కలిశారు. చేతులు, కాళ్లకు కాలిన గాయాలు కావడంతో పాటు, ఊపిరితిత్తులకు పొగ చేరడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్న ట్లు తెలుస్తోంది. అక్కడ వైద్యులు, అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే మాట్లాడారు. మార్క్ కోలుకు ంటున్నాడని, ఊపిరితిత్తుల దగ్గర పొగ చేరడంతో ఆ కారణంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందుల గురించి పరీక్షలు చేస్తున్నామని వారు పవన్ దృష్టికి తీసుకొచ్చారు. మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే మార్క్‌కు పరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. అయితే, తాజాగా మార్క్ శంకర్‌కు సంబంధించిన ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫోటోలో మార్క్ కాళ్లకు గానీ, చేతులకు గానీ ఇబ్బంది పెట్టే అంత గాయాలు అయితే కనిపించడం లేదు. మోచేతి దగ్గర ఒక కట్టుతో పాటు, ముఖానికి ఆక్సిజన్ సిలిండర్‌తో మార్క్ కనిపిస్తున్నాడు. రెండు చేతులతో థమ్స్‌అప్ చూపిస్తూ, తాను బాగానే ఉన్నానని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తోంది.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అటకెక్కించారు

(మొదటి పేజీ తరువాయి)

చేసి రైతులకు నీళ్లు అందించాలని చెప్పేది. రేవంత్ రెడ్డి మాట్లాడితే పేగులు మెడలో వేసుకుంటా, తొక్కుతా చంపుతా తొడలదర కొడతా ఇలాంటి భాష రేవంత్ రెడ్డిది. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది. ఢిల్లీలో బిసి సభకు రాహుల్ గాంధీని తీసుకొని వస్తా పార్లమెంట్‌లో బిల్లు ఆమోదింపజేస్తానని అ న్నాడు. వీళ్ళ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉండి కూడా ధర్నాకు రాలేదు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ మరుసటి రోజు రేవంత్ రెడ్డి లేకుండా పిసిసి అధ్యక్షులతో ఉపముఖ్యమంత్రితో ఫోటోలు దిగారని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మొన్న ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాడు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఎత్తేస్తున్నామని ప్రకటించారు. ఈ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి ఆదేశించిందట ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటారంట. ముఖ్యమంత్రి హోంమంత్రి రేవంత్ రెడ్డి కేసులు పెడితే ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించు కుంటాడు అంట. ఇదేమి రాజ్యం. తోక కుక్క నాడిస్తున్నదా కుక్క తోక నాడిస్తున్నదా అర్థం కావడం లేదు. రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని ఉపముఖ్యమంత్రి బట్టి భట్టి విక్రమార్క చెప్పినట్టే కదా..? హెచ్‌సీయూ విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టారని విడుదల చేసినట్టే కదా..? అక్రమ కేసులో పెట్టినందుకు రాష్ట్ర హోం మంత్రిగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి హెచ్‌సీయూ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలబెడితే.. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్ర జీఎస్టీ ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. కేసీఆర్ ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం 12 శాతం జీఎస్టీ వృద్ధిరేటు ఉండేది. దేశ జీఎస్టీ కంటే సగానికి తెలంగాణ జిఎస్టి వృద్ధిరేటు- పడిపోయింది. దేశం 10 శాతం జీఎస్టీ వృద్ధిరేటు సాధిస్తే తెలంగాణ కేవలం 5 శాతం మాత్రమే వృద్ధిరేటు- సాధించింది.మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లని నరికేసిండు. నిన్న హెచ్ సీయు భూముల్లో 400 ఎకరాల అడవుల్లోనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు. జీవో 58,59 కింద ఇదే పటాన్‌చెరు నియోజకవర్గంలో వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశాం. ఈరోజు రేవంత్ రెడ్డి వచ్చాక 58, 59 జీవో బంద్ పెట్టిండు. పైసలు కట్టినోళ్లకు కూడా పట్టాలు ఇవ్వడం లేదు. రైతుబంధు ఎగ్గొట్టిండు. రుణమాఫీ కూడా కాలేదు, రైతుబంధు రాలే, 4000 పెన్షన్ రాలే, అక్కచెల్లెళ్లకు మహాలక్ష్మి పెన్షన్

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, 09:** చేగుంట మండలం వడియారం గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఐకెపి కేంద్రాన్ని బుధవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, ధాన్య కొనుగోలు కేంద్రాన్ని గ్రామంలో ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవా లని,ధాన్యాన్ని శుభ్రంగా తాలు లేకుండా చేసి 17% తేమ ఉండేటట్లుగా చేసుకొని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని రైతులను కోరారు, ప్రభుత్వం ప్రకటించిన 500,రూపాయలు బోనసులు ప్రతి రైతు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో చిన్నారెడ్డి, మండల వ్యవసాయ అధికారి, హరి ప్రసాద్, ఏపిఎం నర్సమ్మ, మాజీ జడ్పీటీసీ ముదం శ్రీనివాస్, జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి చేగుంట తాజా మాజీ సర్పంచ్ మంచూకట్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, సినియర్ నాయకులు మొహమ్మద్ అలీ తనిషా,తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 09:** చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో NREGS నిధుల ద్వారా మంజూరు అయిన 15 లక్షల రూపాయల సిసి రోడ్ల పనులను ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,రెడ్డిపల్లి ఫ్యాక్స్ చైర్మన్ మేకల వ ర వే ం ష్ , ఉ పా ధ్ య క్షు ల ు శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, మోజమిల్ ,ఎస్సీ సెల్ స్టాలిన్ నర్సింలు దుబ్బాక నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఉద్దీన్, ఉపాధ్యక్షులు బోల్ల ప్రశాంత్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్,కిసాన్ సెల్ చౌదరి శ్రీనివాస్, రాంపూర్ మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్, సాయికుమార్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జూకంటి రాజా గౌడ్,కన్యారాం సతీష్,సంద్రుగు శ్రీకాంత్,అయిత పరంజ్యోతి,రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ చేన్నసేన, నాగరాజు,బలరాం,శ్రీనివాస్, నదిమ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మంచు కుటుంబంలో ముదురుతున్న వివాదం

(మొదటి పేజీ తరువాయి)

వివాదంతో ముందుకు వచ్చారు. ఇలా తాజాగా మరోసారి వార్తల్లో నిలిచింది. తన కారు పోయిందని పేర్కొంటూ మనోజ్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసి,ఇదంతా తన సోదరుడు విష్ణు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం జల్‌పల్లి నివాసం వద్దకు

# వడదెబ్బకు గురి కాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ప్రజలకు సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వేసవిలో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ వేసవిలో ఉష్ణోగ్రతల వల్ల తలెత్తే అనారోగ్య సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ తరఫున జిల్లాలో 21వ తేదీన వైద్యాధికారులు, పల్లె దవాఖాన వైద్యులు, ఎంఎల్ హెచ్పీలతో జిల్లా స్థాయిలో సమావేశాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. వైద్యాధికారులు పని చేస్తున్న చోట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, వడదెబ్బకు గురికాకుండా నివారణ చర్యలు చేపట్టి తగిన చికిత్సకు సంబంధించిన విషయాలను కూడా వారికి అవగాహన కల్పించాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ఆరోగ్య సిబ్బందితో పాటు లైన్ డిపార్ట్మెంట్స్ అయినటువంటి అంగన్వాడీ, సెర్ప్ ఐకేపీ వారితో కూడా సమావేశాన్ని నిర్వహించి, ముఖ్యంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశాలలో ఓఆర్ఎస్ పాకెట్లు అందించే విధంగా చేయడంతోపాటు షెడ్ నెట్ ద్వారా నీడ సౌకర్యాన్ని కల్పించాలని కోరినట్లు తెలిపారు. గ్రామాలలో ఆశా



కార్యకర్తల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 6 గంటలకు వివిధ పనుల నిమిత్తం వెళ్లి 11:30 లోపు ఇంటికి వస్తే బాగుంటుందని సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే తలపైన తెల్లటి రుమాలు, లేకపోతే క్యాప్ లాంటివి ధరించాలని, వదులుగా ఉన్న కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. తాగునీరు అధికంగా తీసుకోవాలని కోరారు. వడదెబ్బ తగలకుండా ఆరోగ్యం పట్ల ఇటువంటి జాగ్రత్తలు పాటించాల్సిందిగా ప్రజలకి సూచించారు. ప్రతి ప్రాథమిక కేంద్రాల్లో ఇంతకు ముందు నుండి కూడా కూలర్స్ పనిచేసేలా చూస్తున్నామని, వడదెబ్బ గురైన వారు చికిత్స కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి వైద్య చికిత్స అందిచడంతో పాటు టెంపరేచర్ తగ్గేటట్లు కూలర్ ను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. వడదెబ్బ కారణంగా ఎవరైనా మరణించినట్లయితే తహసీల్దార్, ఎస్సై, డాక్టర్లతో కూడిన త్రిసభ్య కమిటీ విచారించి నివేదిక ఇస్తారని అన్నారు. ఇచ్చిన నివేదికను కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. వడదెబ్బకు గురైన వారికి తలనొప్పి, తీవ్రమైన జ్వరం, నాలుక ఎండిపోవటం, దాహం వేయడం, లేదా నిద్ర లాంటి స్థితి, వాంతులు, పూర్తి ఆపస్మారక స్థితిలో ఉండడంలాంటి లక్షణాలు ఉన్నవారిని వెంటనే చల్లని ప్రాంతానికి చేర్చాలని,చల్లని నీటిలో ముంచిన క్లాత్‌లతో తూడవాలని సూచించారు. సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా జిల్లాలో 3 లక్షలకు పైగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వడదెబ్బ బారీన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భం గా కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వరంగల్ మహా నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నగరంలో పలు కార్యక్రమాలు నిర్వహిన్నస్తుట్లు తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ముఖ్యమైన 42 చోట్లలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నగర పాలక సంస్థ పరిధిలో పనిచేసే కార్మికులకు వేసవి దృష్ట్యా పనివేళల్లో మార్పు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఎక్కువగా ఎండలో కార్మికులు పనిచేయకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఏడీ జి. వి. భానుప్రసాద్, ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్తేదార్ అహ్మద్, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్ సి యస్ ఈ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వప్న సాతురి కి డాక్టరేట్



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**వరంగల్ లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (కిట్స్‌డబ్ల్యు), కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సి యస్ ఈ ) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న స్వప్న సాతురికి హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వ విద్యాలయం సి యస్ ఈ విభాగం ద్వారా పిహెచ్‌డి డిగ్రీ ప్రదానం చేయబడిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. బుధవారం ఒక ప్రెస్ నోట్‌లో కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ స్వప్న సాతురి "డీప్ లెర్నింగ్ ఉపయోగించి ఛాతీ చిత్రాల నుండి ఊపిరితిత్తుల వ్యాధుల విభజన మరియు వర్గీకరణ" అనే పిహెచ్‌డి థీసిస్‌ను సమర్పించారని అన్నారు. ఆమె హైదరాబాద్‌లోని మాటూరి వెంకట సుబ్బారావు ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ బి. సంధ్య సమర్థ పర్యవేక్షణలో తన పరిశోధనను విజయ వంతంగా పూర్తి చేశారు. న్యుమోనియా, క్షయ, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి ఊపిరితిత్తుల వ్యాధులను ముందస్తుగా మరియు ఖచ్చితంగా గుర్తించడం వైద్య రంగంలో ఒక క్లిష్టమైన సవాలుగా మిగిలిపోయింది. వైద్య ఇమేజింగ్ లో దృశ్య నమూనాల సంక్లిష్టత మరియు అతివ్యాప్తి చెందుతున్న లక్షణాలు దీనికి కారణం. స్వప్న సతురి పరిశోధన రెండు కీలక పనులపై దృష్టి సారించడం ద్వారా ఈ సమస్యను పరిష్కరిస్తుంది. ఛాతీ ఎక్స్-రే చిత్రాల నుండి పల్మనరీ వ్యాధుల బహుళ-తరగతి వర్గీకరణ మరియు సి టి స్కాన్ చిత్రాల నుండి ఊపిరితిత్తుల క్యాన్సర్ ను గుర్తించడం విభజన మరియు వర్గీకరణ రెండింటికీ అధునాతన లోతైన అభ్యాస పద్ధతులను ఉపయోగించడం ద్వారా,ఆమె పని బహుళ ఊపిరితిత్తుల పరిస్థితుల యొక్క స్వయంచాలక మరియు ఖచ్చితమైన గుర్తింపును అనుమతిస్తుంది. ప్రతిపాదిత విధానం రేడియాలజిస్టులకు ఛాతీ ఎక్స్-రే లలో వివిధ వ్యాధుల మధ్య తేడాను గుర్తించడంలో సహాయ పడటమే కాకుండా సి టి స్కాన్‌లలో క్యాన్సర్ గాయాలను ముందస్తుగా గుర్తించడంలో కూడా సహాయపడు తుంది. ఈ స్వయంచాలక వివరణ రోగ నిర్ధారణ ప్రక్రియను గణనీయంగా క్రమబద్ధీకరిస్తుంది, సకాలంలో వైద్య నిర్ణయం తీసుకోవడానికి మద్దతు ఇస్తుంది మరియు రోగి ఫలితాల మెరుగుదలకు దోహదం చేస్తుంది. పరిశోధన ప్రయాణంలో, స్వప్న సతురి ప్రఖ్యాత అంతర్జాతీయ జర్నల్స్‌లో ధ్వని సాంకేతిక పత్రాలను ప్రచురించారు అని సగర్వంగా తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అండ్ ఫార్మర్ హుస్నాబాద్ యం యల్ ఏ, కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి సంయుక్తంగా కంప్యూటర్ టెక్నాలజీ పరిశోధన రంగంలో సమాజానికి అవసరమైన పరిశోధనలు చేస్తున్నందుకు స్వప్న సాతురి ని శుభాకాంక్షలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్, ప్రొఫెసర్ యం కోమల్ రెడ్డి, ప్రొఫెసర్ మరియు సిఎస్ఇ విభాగం అధిపతి, డాక్టర్ పి. నిరంజన్, ప్రొఫెసర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్. డాక్టర్ పి. రమేష్ రెడ్డి , వివిధ విభాగాల డీన్ లు అండ్ విభాగాధిపతులు. కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ డి. ప్రభాకరా చారి, అధ్యాపకులు మరియు సిబ్బంది పిహెచ్‌డి నీ పొందడం పట్ల స్వప్న సాతురి ని అభినందించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

# నీతి, నిజాయితీ ఉంటే చట్టబద్ధంగా మాట్లాడాలి...

**కడియం దౌర్జన్యంపై తీవ్ర ఆగ్రహం..**
**అక్రమ అరెస్టులపై గట్టిగా హెచ్చరిక**
**జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:** జనగామ బీఆర్ఎస్ పట్టణ దళిత నాయకుడు తిప్పరపు విజయ్ ను అక్రమంగా జిల్లా కేంద్రంలోని సబ్ జైలులో నిర్బంధించిన ఘటనపై బుధవారం ములాకాత్ తీసుకోని ఆయనను జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ. కడియం శ్రీహరి తన వయసుకు తగ్గట్టుగా ప్రవర్తించకపోవడంపై, తనపై వ్యక్తిగతంగా వెదవ,



బొచ్చు కుక్క వంటి అభ్యంతరకర పదాలతో తిట్టిన విషయం కొంతమంది కార్యకర్తలు నాయకులు తట్టుకోలేకపోయారు. ఈ తిట్లపై సామాజిక మాధ్యమాల్లో వ్యతిరేకంగా వచ్చిన పోస్ట్‌ను కొందరు కార్యకర్తలు షేర్ చేశారు..కేవలం అదే కారణంగా స్టేషన్ ఘన్‌పూర్, జనగామ ప్రాంతాల్లో ముఖ్యంగా దళిత యువకులపై అక్రమంగా కేసులు నమోదు చేయడం దారుణం..నీతి, నిజాయితీ ఉంటే కడియం శ్రీహరి నువ్వు చట్టబద్ధంగా మాట్లాడాలి..పోలీసుల మద్దతుతో దుర్వినియోగం చేస్తూ ప్రజలను జైలులో పెట్టడం క్షమించరని చర్య అంటూ ఆయన హెచ్చరించారు. దళితులు, ఎస్టీ యువకులు నిన్ను బొంద పెట్టేదాకా ఊరుకోరు. జైలు జీవితం మరిచిపోకుండా నీవు చేసే అక్రమాలకు ఇది శిక్షా రూపంగా నిలుస్తుంది అంటూ ఆయన గట్టి హెచ్చరిక చేశారు.

# పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి

**సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

**నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక):**అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర భారీగా తగ్గినందున భారతదేశంలో పెట్రోలియం ధరలు తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో సిపిఐ ముఖ్య నేతలతో కలిసి పార్టీ సమావేశంలో మాట్లాడుతూ, అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుతున్నప్పటికీ దేశీయంగా పెట్రోలు డీజిల్ తదితర పెట్రోలియం ఉత్పత్తుల ధరలను తగ్గించేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోగా మరింతగా పెంచడం విచారకరమని ఆయన అన్నారు. గడచిన నాలుగేళ్లలో మొట్టమొదటిసారిగా ముడిచమురు బ్యారెల్ ధర 65 డాలర్లకు పడిపోయిందని అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్కు మించి సరఫరా జరగడం వల్ల రోజు రోజుకు ముడి చమురు ధరలు తగ్గుతున్నాయని గతంలోనూ



అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గినప్పటికీ భారత్ లో మాత్రం పెట్రోల్ డీజిల్ ధరలు ఏ మాత్రం తగ్గలేదని ఉత్పత్తి రవాణా ఖర్చులు భారీ స్థాయిలో ఉన్న కారణంగా దేశంగా చమురు ధరలు అధికమవుతున్నాయని పెట్రోలియం డీజి ధరలను జిఎస్టి పరిధిలోకి తేవాలని తద్వారా లీటరు 50 రూపాయలకే డీజిల్ పెట్రోల్ ప్రజలకు అందుబాటులో ఉంచవచ్చని ఆయన అభిప్రాయ పడ్డారు పెట్రోలు డీజిల్ ధరలు తగ్గితే ప్రజలకు నిత్య జీవితావసర వస్తువులు మరియు కూరగాయలు పళ్ళు లాంటి వాటితో సహా ధరలు తగ్గి ప్రజలకు ఉపశమనం లభిస్తుందని కానీ విలాసవంతమైన జీవితాలు అనుభవిస్తున్న మంత్రులకు ఎంపీలకు ప్రజల ఈతి బాధలు పట్టవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గుముఖం పడుతుంటే భారతదేశంలో ఎందుకు తగ్గుముఖం పట్టడం లేదో అందుకు బాధ్యులు ఎవరో... చైతన్య వంతమైన ప్రజలు ఆలోచన చేసి వారికి సమయం వచ్చినప్పుడు తగు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు సమావేశానికి రావుల సత్యం అధ్యక్షత వహించగా.... మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఉన్నారు

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**డిసిసిబి చైర్మన్ దేవేందర్ రెడ్డి**




**మన ప్రజా ప్రతినిధి కొండపాక/కుకునూరు పల్లి మండల్:**మండలంలోని వివిధ గ్రామాల్లో ఐకెపి సెంటర్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. మేదినిపూర్, రవీంద్ర నగర్, కొండపాక, ధమక్కపల్లి,గ్రామాలలో ఐకెపి సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర ప్రభుత్వం బోనస్ అందజేస్తుందని ఖచ్చితంగా ప్రతి గింజను కూడా రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు, కచ్చితంగా క్వింటాల కు సన్నటి వడ్ల కి ఈసారి కూడా రూ. 500 బోనస్ ఇస్తుందని, రైతుని రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ ఉద్దేశమని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో కుకునూరు పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు లు వీరుపాక శ్రీనివాస్ రెడ్డి, రమేష్ రెడ్డి, శేఖర్, ఎమ్మార్వో, ఎంపీడీవో, అగ్రికల్చర్ ఆఫీసర్లు, రైతులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో యువత ముందు ఉండాలి

**మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 09 ఏప్రిల్:**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహం,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వద్ద కవ్వంపల్లి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అని భావించి కేవీస్పీ ఆధ్వర్యంలో చలివేం ద్రాన్ని నిర్వహించడం సంతోషకరమైన విషయం అన్నారు. రోజురోజుకు ఎండలు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల వారిని ఎమ్మెల్యే అభినందించారు. బస్టాండ్ సమీపంలో ఉన్న చలివేంద్రం వల్ల ప్రయాణికులు, బాటసారుల దాహార్తిని మండు వేసవిలో తీర్చడమనే సేవా కార్యక్రమం చేపట్టడం మహోన్నతమైన విషయమని కొనియాడారు. చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయడానికి యువత ముందుకు రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అయిలయ్య యాదవ్, నాయకులు మామిడి రాజు, చిట్టి ప్రదీప్, కూనబోయిన బాలరాజు, గొడుగు నరసయ్య, ఒగ్గు రమేష్, పొడాల నర్సయ్య ,రేగుల కార్తీక్, మామిడి రాజేల్లం , జక్కుల రాజు ,ఒగ్గు మధు, శివరం, నిఖిల్, అనిల్,రవి తదితరులు పాల్గొన్నారు.

# దేవన్నపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బియ్యం పంపిణీ

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, మరియు అంగన్ వాడీ విద్యార్థుల కుటుంబాలకు ఒక్కో విద్యార్థి కుటుంబానికి 25 కిలోల బియ్యం చొప్పున మొత్తం 35 విద్యార్థి కుటుంబాలకు బియ్యాన్ని అంజేశారు. వివరాలలోకి వెళితే కోని పుల్ల కో.. ఫౌండర్ రైస్ లవ్ ఆర్గనైజేషన్ ఫిల్లిప్ పుల్ల డైరెక్టర్, టివిఎస్ రత్నరాజ్ మరియు టి. రిత్విక్ రిప్రంజెంటేటివ్ వారు వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న పేద విద్యార్థులకు 25 కిలోల రైస్ బ్యాగ్ ఉచితంగా డొనేటెడ్ చేస్తున్నామని దానిలో భాగంగానే మా సంస్థ ద్వారా బుధవారం దేవన్నపేట ప్రాథమిక పాఠశాల మరియు అంగన్ వాడీ విద్యార్థులకు బియ్యాన్ని అందించామని తెలిపారు. ఈ కార్య క్రమములో పాల్గొన్న విద్యార్థుల కుటుంబాలు, ఉపాధ్యాయులు సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో 65 వ డివిజన్ కార్పొరేటర్ దివ్యరాజు నాయక్, మండల ఎంఇవో రాజిరెడ్డి, చైర్ పర్సన్ సూరం సునిత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు రమాదేవి, ఉపాధ్యాయులు గుండ ప్రభాకర్, ఆర్. సురేఖ మరియు విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమంలో దాతలను ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు శాలువా తో ఘనంగా సత్కరించారు.



# సన్న బియ్యంతో పేదింట్లో సంతోషం

**ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో భోజనం**
**కొమ్ము విజయ్ కుమార్**



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్** :ధనికులకు మాత్రమే అందుబాటులో ఉండే ఆహారం పేదలకు కూడా చెందాలనే దృఢ సంకల్పం తో ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం నేడు పూరి గుడిసెల వరకు చేరాయి అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్. బుధవారం అంకిరెడ్డిపల్లి గ్రామంలోని పేదకుటుంబానికి చెందిన తలారి రాములు ఇంట్లో విజయ్ కుమార్ తో పాటు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనీల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, గ్రామ ఉపసర్పంచ్ నర్సింగారావులు ప్రభుత్వం పంపిణి చేసిన సన్న బియ్యం తో భోజనం చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పేదల కడుపు నింపాలనే మంచి ఆలోచన తోనే సన్న బియ్యం పంపిణి చేసే గొప్ప కార్యక్రమం చేపట్టింది మన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. ఇది పేద ప్రజలందరికీ వరంలా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దండుగుల లక్ష్మణ్, చెంద్రం, గౌడలక్ష్మి,దండుగుల రాజు,నక్క రమేష్,నర్సింలు,మహిపాల్,తిమ్మ రెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బ్రహ్మం, సీనియర్ నాయకులు నాగరాజు, వార్డ్ మెంబర్ యువజన కాంగ్రెస్ గజ్వేల్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు నందకుమార్, ఎన్ఎస్ యూఐ జిల్లాకార్యదర్శి కొమ్ము భాను చందు, యువజన కాంగ్రెస్ మార్కుక్ మండల ఉపాధ్యక్షులు ప్రభు, సీనియర్ నాయకులు మహబూబ్, జప్తి నాచారం ఇందిరమ్మ కమిటీ మెంబర్ కిషన్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ బిఆర్ఎస్ నాయకులు



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్** :రవీంద్ర నగర్ గ్రామానికి చెందిన కోడెల ఐలవ్వ కు ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయినా 81500 రూపాయల చెక్కును గ్రామ అధ్యక్షులు కోడెల మల్లేశం, మండల రైతు నాయకులు మంద ఐలయ్య లతో కలిసి బారాస మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన కోడెల ఐలవ్వ గతంలోఅనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంది అనే విషయాన్నీ బిఆరెస్ గ్రామశాఖ అధ్యక్షులు కోడెల మల్లేశం యాదవ్ తెలపగ వెంటనే మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఈ సీఎంఆర్ఎఫ్ చెక్ మంజూరు చేయించి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్రాల నాగయ్య, కుసుంబ శేఖర్, మార్క బుచ్చయ్య, మూడోజు శుక్లాచారి, మూడోజు సాయి తేజ, చిన్నబోయిన శేఖర్, మూడోజు విద్యాసాగర్, ఆసర్ల కరుణాకర్, చిక్కుడు బాను, గాధగోని రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి సహాయం చేసిన బెంద్రం తిరుపతిరెడ్డి

**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 09 ఏప్రిల్:**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని వల్లంపట్ల గ్రామంలో నిరుపేద కుటుంబం ఎర్రవెల్లి మల్లయ్య లక్ష్మి కూతురు రతిజ వివాహనికి 10000 వేల రూపాయల టేక్ మంచాలను అందజెసిన బెంద్రం తిరుపతిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద కుటుంబలా కుమార్తెల వివాహలకి ఎల్లపుడు సహాయం చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమం లో బోయిని రంజిత్, పిట్టలఅశ్విని, కర్ల అరుణ్, కర్ల లక్ష్మణ్, గజ్జల శ్రీనివాస్,కర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ పోరాట స్ఫూర్తి ప్రధాత చాకలి ఐలమ్మ

### రుక్మాపూర్ లో ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 09:**చేగుంట: తెలంగాణ చరిత్ర లో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) చరిత్ర లో నిలిచి పోయారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కొనియాడారు.చేగుంట మండలంలోని రుక్మాపూర్ లో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆయన నేడు ఆవిష్కరించారు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. నిజాం నవాబుకూ, ఆయన తొత్తులైన భూస్వాములకూ, వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తన ఇల్లునే కార్యాలయంగా మార్చిందన్నారు.. ఐలమ్మ వ్యవసాయం సాగుచేస్తుంటే ఓర్వలేక జమీందారులు ఆమెపై దాడి చేయగా, ఎదురోడ్డి పోరాటం చేసిందన్నారు.. ఐలమ్మ 'ఆంధ్ర మహాసభ' నాయకత్వంలో ఎర్రజెండా పట్టింది. పోరాడింది. 'గుత్పల సంఘం' సభ్యులు, గ్రామ స్థుల సహకారంతో పంటను తరలించుకు పోవడానికి వచ్చిన గూండాలను తరిమి కొట్టింది. ఐలమ్మ సాధించిన ఈ విజయం తెలంగాణలో భూపోరాటానికి నాంది అయింది. చివరకు రైతాంగ సాయుధ పోరాటం సాగి వేలాది ఎకరాలు సాగు చేసుకునే రైతుల పరం అయ్యాయి..ఉద్యమనాయకుడు కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రత్యేక చొరవతో వేసిన సబ్ కమిటీ తెలంగాణ పాఠశాల విద్యలో ఆమె జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చింది. వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజక వర్గ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ కు 'చాకలి ఐలమ్మ' పేరు పెట్టి ప్రభుత్వం ఆమె పట్ల ఉన్న గౌరవాన్ని చాటుకొందన్నారు..అంతేకాదు చిట్యాల ఐలమ్మను 'తెలంగాణ తల్లి'గా గుర్తించి 2021 సెప్టెంబర్ 26 నుండి ఆమె జయంతి ఉత్సవాలను నిర్వహిస్తోందని ఆయన తెలిపారు.

# ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ఒక వరం లాంటిది

### చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 9:**రోడ్డు ప్రమాదాలు, అనారోగ్య కారణాలతో మెరుగైన శాస్త్ర చికిత్సలు చేయించుకొనే ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు, చేగుంట మండలం చిన్న శివనూర్ గ్రామానికి చెందిన కొఠారి అరవింద్ కు ప్రభుత్వ సహకారం కోసం అప్లై చేసుకున్న గా తనకి ప్రభుత్వం రూ. 60 రూపాయల సీఎం సహాయనిధి ద్వారా మంజూరయ్యిందని ఆయన తెలిపారు. మంజూరైన చెక్కును బుధవారం లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల విన్ కుమార్, రెడ్డిపల్లి ఫ్యాక్స్ చైర్మన్ మేకల పరమేష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్,జనరల్ సెక్రటరీ మొజామిల్, కొండి శ్రీనివాస్, నియోజకవర్గం యువజన అధ్యక్షులు సయ్యద్ ఉస్సమొద్దీన్, ఉపాధ్యక్షులు బొల్లా ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్, సాయికుమార్ గౌడ్, యూత్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, అయిత పరంజ్యోతి, కన్యారం సతీష్, గ్రామ అధ్యక్షుడు నరసింహ చేన్నసేన, నాగరాజు, బలరాం, శ్రీనివాస్, నదీమ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలి...

# జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వసతులు, వైద్య కళాశాల లో సౌకర్యాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సౌకర్యాల మెరుగుపర్చుటకు చర్యలు చేపట్టాలన్నారు. టాయిలెట్ల మరమ్మత్తులు, అవసరమైన క్రొత్త టాయిలెట్ల నిర్మాణంనకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. విభాగాల వారిగా కావాల్సిన సౌకర్యాల నివేదిక ఇవ్వాలన్నారు. ఓపి గదులు చిన్నవిగా ఉండడం వల్ల ఇబ్బందిగా ఉన్నట్లు, సరిపోవు విధంగా ప్రత్యామ్నాయ గదులు చూడాలన్నారు. మరో అంతస్తు, లిఫ్ట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. రేడియాలజిస్ట్ తదితర కావాల్సిన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పై నియామకానికి చర్యలు తీసుకోవాలని, కావాల్సిన పరికరాలు, టెస్టింగ్ కిట్స్,మందుల జాబితా సమర్పించాలన్నారు. ఎలక్ట్రిషియన్, ప్లంబర్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల వసతులు, మరమ్మతులపై దృష్టి పెట్టాలన్నారు. ఆరోగ్యశ్రీ వార్డ్ ను అభివృద్ధి చేయాలన్నారు.ఆరోగ్యం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కని, ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించే బాధ్యత మనపై ఉందని కలెక్టర్ అన్నారు. ప్రతి విభాగాధిపతిని వారి వారి విభాగంలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సౌకర్యాల విషయమై వెంటనే చర్యలు చేపట్టనున్నట్లు అన్నారు. వైద్యాధికారులు సేవాదృక్పథంతో ప్రజలకు వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. సైదులు, వైద్యాధికారులు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ షఫీయుల్లా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల

### ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**మన ప్రజాప్రతినిది:**ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుట్టడం అదృష్టం అమ్మాయిలను బాగా చదివించాలి సన్నబియ్యం లబ్ధిదారులైన అమ్మాయి తల్లిదండ్రులతో కలిసి భోజనం సారధినగర్ లో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి, స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ ప్రేమానురాగాలకు ప్రతీకైన ఆడపిల్ల పుట్టడం తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం పట్టణం సారధి నగర్ లోని మౌనిక - సురేష్ దంపతులకు 2025, మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని, ఈ సందర్భంగా బుధవారం ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, బట్టలు, సర్టిఫికెట్ అందించి తల్లిదండ్రులను, అత్తమామలు ఆరూరి మంగమ్మ, ఆరూరి నరసింహాలను శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల అని, ఆడపిల్ల పుడితే భారంగా భావించకుండా అదృష్టంగా భావించి అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు.ఇంటిలో అమ్మాయిలు ఉంటే ఇల్లు కళ కళ లాడుతుందని, ప్రతి ఆడపిల్లను ఉన్నత చదువులు చదివించాలని, కుటుంబానికి గొప్ప పేరు తీసుకుని వస్తుందని అన్నారు.మౌనిక - సురేష్ దంపతుల కోరిక మేరకు పెద్ద పాప రితికకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం గావించారు.అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యం అందిన వివరాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ రవి కుమార్, సిడీపీఓ వీరభద్రమ్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం







**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారి రెహమాన్ సూచనలతో కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు సిబ్బంది మరియు వారి కుటుంబాలకు ఉచితంగా కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు.శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కొరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి శరీరంలోని అన్ని అవయవాలలో కళ్ళు చాలా ప్రధానమైనవి అని అన్నారు.ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కంటిచూపును ఎప్పటికప్పుడు సరిగా కాపాడు కోగలిగితేనే మన దైనందిన కార్యక్రమాలను సరిగ్గా చేసుకోగ లమని తెలిపారు. పోలీసు అధికారులు,సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు కంట పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో సుమారుగా 300 మందికి పైగా కంటి పరీక్షలు (స్క్రీనింగ్, డిస్టెన్స్ విజిబిలిటీ టెస్ట్) చేయించు కున్నారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం వన్ టౌన్ సిఐ కరుణాకర్,టుటౌన్ సీఐ రమేష్,త్రీటౌన్ సీఐ శివప్రసాద్ ,జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి, ఆర్ఐలు సుధాకర్, కృష్ణారావు,నరసింహారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతాం

### జుకంటే రాజగౌడ్

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 09:** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తలపెట్టిన జై బాబు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి విజయవతం చేయాలని నార్సింగ్ మండల కోఆర్డినేటర్ జుకంటి రాజగౌడ్ అన్నారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ నన్ను నర్సింగ్ మండల కోఆర్డినేటర్ గా నియమించినందుకు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి , పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కు కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాబు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమము ను నార్సింగ్ మండలం లో త్వరలో తలపెట్టే కార్యక్రమాని మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధుల, సహకారంతో, మండలం లో విజయవంతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామాల్లో తీసుకెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. నాటినుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ముందుండి పనిచేస్తున్న కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఏఐసిసి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తతో ముందుండి నడిపిస్తామన్నారు. బిజెపి పార్టీ లో కొంతమంది పెట్టుబడుదారుల కోసం ప్రభుత్వ సంస్థలను, పెట్టుబడుదారులకు, దారా దత్తం ,చేస్తుందని విమర్శించారు. దేశంలో ప్రజావసరాల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ కూడా పెట్టిన ఆస్తులను అంబానీ , ఆధాని, వశం చేయడానికి చేస్తున్న బిజెపి, కుట్రలను, విధి,విధానాలను ప్రజలకు వివరిస్తామన్నారు. మహాత్మా గాంధీ స్వాతంత్ర ఉద్యమం చరిత్రను చేరిపి వేసే విధంగా,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కేందుకు కుట్ర చేస్తుందని పేర్కొన్నారు. అట్టి ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటామని తెలిపారు. దీనికి ప్రజలు మద్దతు పలకాలని కోరారు. దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల కోసం ఆనాడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని దానికి అందరూ సహకరించాలని కోరారు.

